# జలపాతం

## శ్రీ పులిపాక జగన్నాథరావు

చంప ఆ సర్వసాధారణపు జలపాతాన్ని అంత ప్రియంగా, హృదయంలో ఆరాధ్య దేవతగా పూజించటంలో ఆంతర్యమేమిటి? వర్ష కాలంలో వాగూ వరదా వచ్చినప్పుడు అది ఉద్ధృతంగా, హోరుతో గుండెలనవియ చేయగలిగినా, ఇతర సమయాలలో వర్ష పుజల్లు విలువకలిగినది మాత్రమే! కాని చంప దానిని 'నయాగరా అంత గొప్పది! అందమైనది! ఆనందానుభూతిని ప్రసాదించగలిగినది' అని వర్ణించటానికి కారణమేమిటి? ఆరహస్యమేమిటో ఆమె తెలియచెప్పలేదు. దానిని ఆమె గుప్తధనంగా పరిగణించింది. అయితే ఆమె భర్త నవ్వుతూ ఆకారణమేమిటో నాకు మొన్ననే ఇలా చెప్పాడు:—

"దేశస్వాతంత్ర్య సమరపు రోజులలో పరప్రభుత్వం నన్ను పట్టి ఇచ్చిన వారికి పదివేలరూపాయల బహుమానమని ప్రకటించింది.

చంప పరప్రభుత్వపు రహస్య గూఢా చారిణిగా ఉండేది. ఆమె నా ఆచూకీ, నివాసస్థలం మారుపేరుతో కడుజాగరూకతతో ఉన్నా పసిబట్టింది.

నేను చంప అంద చందాలను, ధైర్యాన్ని విని ఆమెను పెళ్లాడటం పెద్ద భాగ్యంగా పరిగణించక పోలేదు.

అయితేనేం! చంపా, నేనూ వేరు పతాకాల క్రింద వేరు ఆశయాలతో పోరాడుతున్నాము.

చంప తన ప్రభుత్వాధికారులకు ఒప్పచెప్పటానికి నన్ను బందీగా తీసుకువెళ్లుతూన్నది. దారిలో జలపాతం ఉన్నది. అది వర్షా కాలం. సామాన్యంగా జలపాతం క్రిందగా పోతే శరీరం తడవటం తప్ప ప్రమాదమేమి ఉండదు.

కాని వాగు, వరదా ఏకమై జలం వేగంగా పడటం మొదలుపెట్టింది.

దాని క్రిందగా ఆమెపిస్తోలు గుండును నా వెన్నున బారుచేసి తీసుకువెళ్లుతున్నప్పుడు నాకు సంభవించగల దుర్గతి ఏమీగుర్తుకురాలేదు. ఆమె స్పర్శకే నేనానందించాను. 'చంపచేత పట్టుపడటం ఎంత అదృష్టం! అనుకున్నాను' నేను వెనక్కు ఒక్కసారి ఆమె రూపంవేపు చూచి.

'పదివేల రూపాయల బహుమానం నీకు నీ ప్రభుత్వం నన్ను పట్టి ఇచ్చి నందులకు ఇస్తుంది కాబోలు!' అని నేనామెను దెప్పిపొడిచాను.

'అవును! పదివేలు! తరువాత నాకిక ఈ ఉద్యోగపు బాదరబందీ ఉండదు. సుఖంగా జీవనయాత్ర సాగించ వచ్చు' అన్నది చంప ఆనందంగా.

అప్పుడామె ముఖం చంద్ర బింబంవలె వికసించి ఉన్నది.

"తరువాత నీవు పెళ్ళిచేసుకుంటావు కాబోలు! నీ భర్త ఎవరో అదృష్టవంతుడు. ఇంత రూపసంపదను,పదివేలను కట్నంగా పొందుతాడు."అన్నాను నేను చేతులూపుతూ. ఆమె నా చేతులను బంధించలేదు.

"ముందునీకు కొన్నిక్షణాలలో జరుగగల పెళ్లిని గురించి ఆలోచించుకో!" అని చంప ఆగ్రహంగా నా ఎత్తిపొడుపుకు జవాబిచ్చిందో లేదో, కాలుజారి జలప్రవాహంలో పడిపోయింది. ప్రవాహం వేగంగా సాగిపోతున్నది. వర్షంకురుస్తున్నది. చీకటి పడుతున్నది. నేను వెంటనే ప్రవాహంలో దూకాను. చంపను రక్షించేపని యామయాతన కలిగించింది.

అచేతనంగా ఉన్న ఆమె శరీరాన్ని నా భుజం మీద వేసుకుని ఒక చేత్తో ఈదుకుంటూ ఒడ్డున చేర గలగటం — సర్వేశ్వరుని కృపవలననే! చంప ఎంతో సేపటికి కళ్లు తెరచింది. జలపాతం ప్రక్క కొద్ది దూరం నిర్మానుష్యంగా ఉన్నది. 'అదుగో దూరంగా చంపా - మీ ప్రభుత్వపు ఆఫీసు దీపం- త్వరగా నన్నక్కడికి తీసుకుపో, అలసిపోయాను.' అన్నాను నేను.

చంప కళ్లు చెమ్మగిల్లినై. 'నీ దేశాభిమానం ఎంత గొప్పదో, నీ త్యాగ నిరతీ అంతే గొప్పది. శత్రువువైన నన్ను జలపాతంనుంచి కాపాడావు. పదివేల రూపాయలకు గడ్డి తిందామనుకున్నాను. మా గూఢచారి దళానికి నీ దేశభక్తి తెలియనిది కాదు. దాని విలువ అమూల్యమని మాకు తెలుసు. వెనుక నిన్ను వీరుడుగానే ఎరుగుదును. నిన్ను బందీగా తీసుకువస్తున్నప్పుడు నీరూపానికి నేను భ్రమసిపోక పోలేదు.

ఇప్పుడు ఈ సద్గుణానికి రిచ్చబడ్డాను.

'నీ భర్త ఎవరో అదృష్టవంతుడు.' అన్నారు మీరు. అతడెవరో కాదు - "మీరే! ఇంత రూప సంపదను కట్నంగా పొందుతున్నారు" అన్నది చంప.

"అదీ, ఆ జలపాతపు రహస్యం'" అన్నాడామె భర్త ఈ కథ నాకు చెబుతూ బిగ్గరగా నవ్వుతూ చంపవేపు చూచి.

చంప తలవంచుకున్నది సిగ్గుతో.

మెదడును చల్లబరచి,
శిరోజములను నల్లబరచి,
కుదుళ్లను పదిలము చేయునది

కేసరి గారి

భృంగామలక తైలము

వెల రు. 2-0-0

వాడి చూడండి.

కేసరి కుటీరం లిమిటెడ్

రాయపేట, మద్రాసు 14.